గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములలో ప్రకటింపబడు ఆంధ్ర జాతీయ పత్రిక

సంపుటము ౧౮ … హైదరాబాదు దక్కన్ … సం. శ్రావణ శు. … సోమవారము … సంచిక ౬౩

హిట్లర్ నిర్బంధింపబడెను

"హిట్లరు నిర్బంధింప బడినాడని గట్టివదంతులు గలవ" అని నేషనల్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ విలేఖరి అంకారా నుంచి నేడు తెలియ చేసెను

జర్మనీలో అంతఃకలహం

ఒక జర్మన్ మిడియంవేవ్ రేడియోనిలయం నుండి ఒక వ్యాఖ్యాత, హిట్లరును వంచకుడని చెప్పినట్లును … హిట్లరుదే, ఆధికారులంగను … [illegible]

కీలులో తిరుగుబాటు

కీలులో తిరుగుబాటు ప్రయత్నాలు చేసి … [illegible]

విరోధులను నిర్దాక్షిణ్యంగా నాశనం చేయగలను

హిట్లరు గాయపడిన తర్వాత రేడియో ప్రసంగము … [illegible]

నేనుపనిచేయటానికే జీవించియున్నాను

హిట్లరు … [illegible]

జపాను మంత్రివర్గం రాజీనామా నిచ్చింది

న్యూయార్కు, జులై … [illegible]

టోకియో రేడియో ప్రకటన

టోకియో … [illegible]

చికాగోలో ఆనందం

చికాగో జులై … [illegible]

శ్రీ సం॥ వీరభద్రశర్మగారి వీడ్కోలు

శ్రీ … వీరభద్రశర్మగారు … [illegible]

/ సు ప్రతాపరెడ్డి. కార్యదర్శి.

ఉద్దూలిపి నిర్బంధం

జయపురం … [illegible]

భారతదేశానికి స్వాతంత్ర్యం సమకూరితే నేనో మెట్టు దిగటానికి సిద్ధమే!

ఒకరికిచ్చినంకి ప్రతిపాదనలు చేయలేదు

కవద్యాక్రమాన్ని వివరిస్తూ మహాత్ముడు ఇట్లన్నారు —

నేను సర్వాధికారాలు చేతిలో పెట్టుకొని, యుద్ధాన్ని సాగిస్తూ వుండేవాణ్ణి, సంస్కారం పొంది, కమీభావం కలిగి శక్తి సంపన్నంగా వుండే ప్రజాభిప్రాయం తప్పకుండా మార్పగలదు మన లక్ష్మ అపార్థం చేసుకుంటారేమో అనిగాని, తిరస్కరించబడతానేమో అనిగాని భయపడకూడదని అనుభవంవల్ల గ్రహించాను.

కాంగ్రెసు పెద్దదల్చు తిన్నమాట వాస్తవమే కాని, దానిగురించి నే నాలోచించడమే లేదు కాంగ్రెసువాదులూ, … పన్నెండు … నుంచి ప్రయాణం సాగించారు కాబట్టే నేను ప్రపంచములో భారతదేశానికి గౌరవం ఎక్కువైంది. ప్రజాశక్తి … సుదీర్ఘమైన స్వాతంత్ర్య జీవితంలో నాకు ఇలాంటి అపజయం మరేదీ అనుభవానికి రాలేదు విజయం అంటే భారత స్వాతంత్ర్య సిద్ధి అనివార్యమైనది నాజీవితంలో అదిచేకూరవచ్చు చేకూరకపోవచ్చు దానితో నాకునిమిత్తంలేదు నాజీవితాంతం వరకూ నేను దానికోసం కృషిచేస్తాను భగవదిచ్ఛ నుబట్టి విజయసంప్రాప్తి అవుతుంది

ఇప్పటికి ౧౯౪౨ ఆగస్టు పరిస్థితులకూ భేదం వున్నది.

ఇతరదేశాల విషయం ఎలావున్నా, ఇండియా … [illegible]

రమేమిటి? వెంటనే ఇండియాకు స్వాతంత్ర్యమిచ్చామని ప్రకటించాలని కోరుతూవున్నాను అయితే యీ యుద్ధ సమయంలో మాత్రం ఈ స్వాతంత్ర్యం కొన్ని కట్టుబాట్లకు లోనౌతుంది దీనిలో ఉన్న కారణ మీకు తెలిసినదే కాంగ్రెస్ సంస్థకు దీనిని ఆమోదించాలని నేను సలహా యివ్వలేకపోతే, నేను ద్రోహం చేసినవాడనౌతాను … [illegible]

మీ యిష్టము వచ్చిన ఫ్యాషనులలో

స్త్రీలకు, పురుషులకు మరియు పిల్లలకు

ది న్యూ ఫ్యాషన్ హాల్

దస్తులకొరకై గొప్పరకపు

సిలుకు, కాటన్, వులెన్, మరియు ఇతర వస్త్రములు, క్రొత్త రకాలు, చిత్ర వస్తువులు, బహుమ తిప్పెట్టెలు మొదలైనవి మిక్కిలి చౌక ధరలలో

పత్తరుగట్టి మసీదు యెదుట హైదరాబాదు - దక్కన్

గోలకొండపత్రిక
తారణ నం॥ శ్రావణ శు। ౫ సోమవారము

అఖిలభారత న్యాయసభ

అఖిలభారత న్యాయమహాసభ హైదరాబాదు నగరములో జరిగినది మన ప్రభుత్వానికి ౧౫౦౦౦ రూపాయిల వ్యయము అయినది పెద్ద పెద్దబిరుదావళీ విరాజమానులైన వకీళ్లు వస్తారని ప్రకటించిరి వారు రాలేదు. రాకపోతే యేమి సభమాత్రం జరిగిందికదా.

ఈ కాలములో అన్ని వృత్తులవారున్నూ సభలుచేస్తున్నారు డాక్టర్లు, ఇంజనీయర్లు, వర్తకులు మున్నగువారు సభలనుచేయుచుండురు అదేవిధముగా వకీళ్ళున్నూ సభలుచేసినారు. సభల యుద్దేశము వృత్తిలో మేలైనమార్పులు చేయుటయే అని అందరున్నూ అంటారు. ఇప్పుడు హిందూస్థాన మంతటను ప్రచారమందుండు న్యాయశాసన పద్ధతిలో మార్పుఆవసరమా లేదా అని ఆలోచించవలెను అవసరము లేదనుకుంటే సభచేసే శ్రమయున్నూ లేదనుట సాధారణ తర్కపద్ధతి. మార్పు అవసర మనుకొంటారా ఈ సభ యేమి సాధించినట్లు?

మనదేశములో ఇప్పుడుండేది ఇంగ్లీషు న్యాయపద్ధతి. ఇంగ్లీషువారికి ద్రావిడప్రాణాయామ మిష్టం సూటిగా చెప్పేసంగతిని ఊరుచుట్టూ తిరిగివచ్చి చెప్పిపోతారు పనికిరాని పాతవాటిని తొలగింపరు వాటిలో పేచీలూ మార్పులూ చేసుకొంటూపోతారు. ఇంగ్లీషు భూమిశాసనం (Land Tenures) చూస్తే ఈసంగతి బాగా తెలుస్తుంది ఇంగ్లీషువారు ఆచారానికి ఎక్కువప్రాముఖ్యత ఇస్తారు దాన్ని అలిఖిత న్యాయము (Unwritten law) అని అంటారు. ఇంగ్లీషు న్యాయశాస్త్రములో బ్రదికిన మనిషి చచ్చిపోతాడు. బ్రతికి ఉన్నా చచ్చినాడని అంటారు (Civilly dead) ఊరంతా ఒక ఖూనీని కండ్లారచూస్తారు కాని ఇంగ్లీషు ఖానూనులో శాస్త్రోక్తముగా సాక్ష్యము రుజువుకాకుంటే ఆఖూనీ కానట్టే! ఇట్టి గందరగోళపు న్యాయశాస్త్రము బ్రిటనునుండి మనకు దిగుమతి అయినది

భారతీయులకు ఇంతటి పేచీన్యాయము అవసరములేదు. వారెన్నడున్నూ ఇట్టివి యెరుగరు అప్పుచేస్తే తరతరాలుగా తీర్చవలెనని భయపడేవారు. ఇప్పుడు అప్పుతీసుకున్న క్షణంనుండి యెగురగొట్టే లాపాయింట్లు వెదకుతారు. మంచి కొమ్ములుతిరిగిన వకీళ్ళు అట్టి పాయింట్లనుకూడాతీసియిచ్చి కేసులనుగూడా గెలిపించుతారు భారతీయులకు ప్రమాణమంటే ప్రాణభయం. అబద్ధప్రమాణం గుళ్ళో దేవుని నెత్తిన చేయిపెట్టి చేస్తే వంశనాశనమగునని భారతీయులు భయపడేవారు. ఇప్పుడు కోర్టుబోనులోఎక్కి దేవుని సాక్షిగా సత్యమే చెప్పతాను సత్యం తప్ప అబద్ధంచెప్పను అని ప్రమాణంచేస్తారు మరుక్షణమే ఘోరమైన అబద్ధాలు, ఒకటి రెండుకాదు నూర్లకొలది సాక్ష్యం పూర్తిఅయ్యేలోపల చెప్పిపోతారు

భారతీయులకు న్యాయం విక్రయమగుట తగదు ఇప్పుడు అన్నివిధాలా న్యాయవిక్రయ మవుతుంది. ప్రభుత్వానికి పన్నులిచ్చేది న్యాయమహాసనకే అది [illegible] ట్లాడితే ఫీసు, అడిగితే స్టాంపు, ప్రతిదానికి దండుగలే, ఇచ్చుకోవలెను వకీళ్ళ ఫీసైతే చెప్పకొనరాదు [illegible] వకీలైతే అంత పెద్దఫీసు! వారితో ౧౫ నిముషాలు ఆలోచనచేస్తే ౫౦ రూ వరకు ఫీసు ఇచ్చుకోవలెను

మొత్తానికి ఈనాటి న్యాయస్థానాలు పేదలకొరకు పనికిరావు ధనవంతులకే లాకోర్టులు ధనమున్నవారు చాలామంది అన్యాయమునుచేసికూడా తప్పించుకొని పోతున్నారు ఈదృశ్యాలను దేశమంతటా అందరున్నూ చూస్తూనే ఉన్నారు అందుచేతనే హిందూస్థానములో

జో జీతా వో హీరా
జో హారా వో మరా
గెలిచినవాడు ఓడినాడు
ఓడినవాడు మూడినాడు

అనేసామెత అయిపోయింది

ప్రాచీనమునుండి మన దేశములో పంచాయతీ న్యాయస్థానములు ఇంగ్లీషువారు దేశాన్ని గెలుచుకునేవరకుబాగా పనిచేసెను [illegible] ధనోద్భవ హింసోద్భవ(దీవానీఫౌజ్దారీ) కేసులన్నీ న్యాయముగా విచారించి తీర్పు చెప్పుతూఉండిరి ఇంగ్లీషువారు తమ పద్ధతులను ఓడిన హిందూస్థానీలపై మోపే ఆసక్తితో పంచాయతీని తుడిచివేసి తమ గందరగోళ న్యాయపద్ధతిని ప్రవేశపెట్టిరి. ఈ ఇంగ్లీషుపద్ధతి మన బీద దేశానికి కేవలమున్నూ పనికిరాదని స్పష్టపడిపోయినది వీరిఖానూనుకూడా సామాన్యమైనదికాదు. అది బండి మోత కాదు, అది ఒక రైలుబండి మోతయై పోయినది.

హిందూస్థానములో ఎచ్చటకూడా పదారణాల న్యాయం దొరుకదంటూ ఇంగ్లండులో ప్రీవీకౌన్సిల్ పెట్టినారనవలెనా? మన [illegible] శాస్త్రిలకు భాష్యాను ఆ శ్వేతర్లే బలేబాగా చేస్తారా యేమి? ఈప్రీవీకౌన్సిలును ఎత్తివేయవలెను అవసరమైతే ఢిల్లీఫెడరల్ కోర్టుకే ప్రీవీకౌన్సిల్ అధికారాలన్నీ అప్పజెప్పవలెను

ఇట్టి విషయాలెన్నో ఆలోచించుము లైయుండెను ఇవన్నీపై మహాసభలో చేసినారా? చేయకుంటే యేమి సాధించినట్లు? మనకు ౧౫౦౦౦ రూపాయాల నష్టాన్ని సాధించినట్లే !!

౨౫వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

౨౫వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభను ఈసంవత్సరము మహరాష్ట్రమునకు ఆహ్వానించి సింగరేణి కాలరీస్ (ఇల్లెందు)లో జరుప నున్నారనియు, సుప్రసిద్ధాంధ్ర నాయకులు బూర్గుల రామకృష్ణారావుగారు అధ్యక్షతవహింతురనియు సభ సెప్టెంబరు మూడవ వారములో జరుగుననియు తెలియుచున్నది ఈ ప్రయత్నమును సమాహృదయపూర్వకముగా అభినందించుచున్నాము. మహరాష్ట్రీయులు విరివిగా ఈసభలో పాల్గొని గ్రంథాలయోద్యమమున, అభివృద్ధి పరతురుగాక!

జాగీరుదారు దౌర్జన్యం

౧౯-౭-౫౪ తేదీన మధిరతాలూకా వరంగల్ జిల్లా యేరుకూరు గ్రామకాపురస్థుడు పదిమల బిచ్చాలు మరియిద్దరు పిల్లలు [illegible] శ్రీ, కొమ్మినేని రోశయ్యగారి బీటులో (౧౩ ఎ) మేకలను మేపుచుండగా గార్లపాడు జాగీరుదారగు [illegible] వెంకటప్పారావు జాగీరుదారుతాలూకు ౧ గుమాస్తా ౨ జవానులు మొత్తం నలుగురు అచటకువచ్చి మేకలనుకాయుచున్న [illegible] యిద్దరు పిల్లవాండ్లు పారిపోయిరి, మిగిలిన బిచ్చాలును [illegible] అడ్డగించి తా మని బెదరించుచు మేకలను మొత్తం తోలుక పెళ్ళి ఆరోజు వారి గడీలో [illegible] సదరుబిచ్చాలు వారలతో [illegible] చెప్పతేక యింటికివచ్చి ౧౯ తేదీన గార్లపాడు గడీలో తనమేకలు వున్నట్లు తెలుసుకొని అచటకు వెళ్ళెను. వారు ఆన్నారుగూడెం (బంజరు) దొడ్డికి పలపించినామని సమాధానముచెప్పిరి. సదరు అన్నారుగూడెంకు బందెడబ్బున్నూ [illegible] సహాయముచేపెళ్ళి చెల్లించవలెను (౧౩-౭-౫౦)కు రసీదుతీసుకొని రోడ్డుపైన మేకలనుతోలుకొని వచ్చుచుండగా పైవారు [illegible] గ్రామసమీపమునకు వచ్చుసరికి [illegible] అడ్డవచ్చిన గొల్లలను [illegible] మేకలను తోలుకవెళ్లి తమగడీలో [illegible] సదరుబిచ్చాలు [illegible] యింటికివచ్చుసరికి [illegible] పోలీసు మదదుగారు సా॥ దొరావచ్చు [illegible] తెలుసుకొని వెంటనే యీవిషయమునుగూర్చి [illegible] వారివెంబడి దాఖలుచేసుకొనగా [illegible] బిచ్చాలును [illegible] గాలించవలసి [illegible]

౨౨-౭-౫౪ పైరా. ట్రేడ్ యూనియన్ కార్యాలయం	ఇట్లు గుంటుపల్లి వెంకటసుబ్బయ్య ఆర్గనైజరు

ఎన్నికలు

౧౯-౭-౫౪ భువనగిరి బజారు

స్థానిక ఆర్యవైశ్య యువజనసంఘములో సంఘాధ్యక్షులగు [illegible] గుప్తాగారి అధ్యక్షతన సమావేశమై యీక్రిందివిధముగా నూతన కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొనిరి. అధ్యక్షులు [illegible] గుప్త ఉపాధ్యక్షులు [illegible] కార్యదర్శి [illegible] వెంకయ్య గుప్త సహాయకార్యదర్శి కొత్త నారాయణ గుప్త గ్రంథాలయాధికారి పెద్ది అంజయ్యగుప్త కోశాధికారి అనాదిరాజయ్యగుప్త వ్యాయామశాలాధికారి యెర్రమల్లి ఇంద్రసేన గుప్తాగారలను ఇంకను కొందరిని సభ్యులుగాను ఎన్నుకొనిరి ఎన్నికల తదనంతరము కార్యదర్శి అగు పెద్దివీరయ్యగుప్తాగారు యీసంవత్సరం జరిగిన కార్యముల [illegible] సంఘకార్యములను జరుపగలందులకు సభ్యులను [illegible] సమావేశమును జయప్రదముగా జరిపినందులకు కృతజ్ఞతలు తెల్పిరి, తదనంతరం సంఘావశ్యకతను గూర్చి ఉపన్యాసములు జరిగినపిమ్మట సభముగింపబడెను

అమ్మవారి పండుగ

[illegible] బాబా [illegible] ఏరియాలో చేరిన భువనగిరి బజారునందు ౨౧-౭-౫౪ గురువారంరోజు ౫౦ సంవత్సరముల నుండి సాత్విక పూజచే జరుగుచున్న మహంకాళీఉత్సవము యీతడవ [illegible] లేక అమ్మవారి పండుగ ఆత్యంత జయప్రదముగ సాత్విక పూజచే నొనర్పబడెను యీవిషయమున శ్రీపాద్దుటూరి చంద్రయ్యగారు యెర్రమల్లి [illegible] య్యగారు ఎంతయూ ప్రశంసనీయులు. వారికిసంఘమువైపునుండి ధన్యవాదములు అర్పించుచున్నాము,

ఇట్లు
పెద్ది అంజయ్యగుప్త
ఆ. వై. యూ. సం. గ్రంథాలయాధికారి.

సంస్కృతాంధ్రకళాశాల వరంగల్

౧౯౩౩లో నందిగొండ శంకరశాస్త్రిగారు [illegible] ప్రజల సహాయముతో స్థాపించిన సంస్కృతాంధ్ర కళాశాలనుండి ఈసంవత్సరము [illegible] విద్యార్థులు ప్రవేశపరీక్షకొచ్చిరి

ఈ కళాశాలలోనే ముగ్గురువిద్యార్థులు హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైరి యిట్లు వృద్ధిలోనికివచ్చుచున్న ఈ కళాశాల భాషాభిమానులెల్లరు తగురీతి సహాయమొనర్చి కళాశాల వృద్ధికితోడ్పడవలెనని విశ్వసిస్తున్నాము

వర్షితాలూకా ఆ ధ్రమహాసభ క్షేమక్ష్య గుంటి [illegible] ౨౧-౧౦-౫౪ రోజున సాయంత్రి [illegible] పట్టణములో తాలూకా సంఘ కార్యాలయమునందు సమావేశము జరుగును.

•• ••

ఆంధ్రమహాసభ ఆత్మకూరు జిల్లా కార్యకారిణీసభ తే ౨౫-౧౦-౫౪ రోజున స్థానిక-ఘ కార్యాలయ భవనమునందే [illegible] జిల్లా సంఘ కార్యాలయములో [illegible] సమావేశమగును.

••• •••

బడిలో విద్యార్థిలకు తావు లేదు

కొందరు చాలించుకొన్నారు!!

సూర్యాపేట

మిడిల్ స్కూలులో ౫౦౦ మంది విద్యార్థులు ప్రైమరి స్కూలులో సుమారు ౭౦౦ మంది విద్యార్థులున్నారు. నాల్గవతరగతినుండి సెకండుఫారము వరకు రెండు సెక్షనులు చేయబడినవి థరడుఫారములో ౭౦ మంది యున్నప్పటికి రెండు సెక్షనులు చేయబడలేదు కారణములు టీచర్లు లేకపోవుట ఫర్నిచరు చాలకపోవుట వేరే ఎక్కువ గదులు లేకపోవుటయే, ౫వ అప్లికేషనుండి సీట్లు బంద్ జైనట్లు తెలుపుచు ప్రవేశము ఆపినారు. ఈస్కూలులో ఎంతోమంది విద్యార్థులు వేరేగత్యంతరము లేక విద్య వదిలి వెళ్లిపోవుచున్నారు వేరేతావులలో మాత్రము సీట్లు దొరుకునా దొరికితే ఖర్చులు వ్యయం భరించగలరా? కరువు బాధవలన కష్టించు బీదకుటుంబీకులకు నీసమ మెట్రిక్ లేమను చదువు అంటే ఎంత కష్టమో వేరే చెప్పనవసరములేదు స్థానికముగ నల్లగొండలో, హైదరాబాదులో ఖమ్మంలో చదివి లేవలము ఆర్థికకారణ భోజన సౌకర్యములు లేకపోవుటచే విద్యనొదలిన విద్యార్థులు చాలామంది గలరు

మూసానదివలన దాని ప్రవాహముకు బట్టి తాలూకా హాలిఫేరులు నియమించబడినవి కావున మిర్యాలగూడెము నల్లగొండ. తాలూకాల గ్రామాలు సూర్యాపేటకు ౭ మైళ్ళ దూరములోనే యున్నవి, కాబట్టి పై మూడు తాలూకాలనుండి ఎక్కువమంది విద్యార్థులు సూర్యాపేటలోనే చదువుటకు వస్తారు. దానికి నిదర్శనము హుజూరునగరు మిర్యాలగూడెం విద్యార్థుల సంఖ్య సూర్యాపేట విద్యార్థులసంఖ్యతో పోల్చిన తెలియును

గత సంవత్సరము ౭ వర్షాలు కురుస్తానని ౨౦౦ మంది విద్యార్థులు నల్లగొండ హైదరాబాదు నుండి వచ్చిరి ప్రవేశించుటకు [illegible] రోజుల వరకు యిచ్చుచే ఎంతో ఆశతో ఉన్నప్పటికి మరొకలా రానందున యితరచోట్లకు వెళ్లిరి కాని వారిలో సగముకన్న ఎక్కువ విద్యార్థులకు సీట్లు దొరకలేదని తర్వాత తెలిసినది.

౩ సంవత్సరములనుండి యిచ్చట ౩౦ మంది విద్యార్థులతో కూడుకొనిన వసతి గృహము మెయిన్‌రోడ్డునను బడుచున్నది, యింతవరకు [illegible] గారు అమృతరెడ్డిగారలు యీ వసతి గృహానికి సహాయపడుతున్నారు. విద్యాభివృద్ధిని చూచి తాలూకాదార్ గారు యిచ్చట ఒక వసతిగృహం ఏర్పాటు జరుపుమని తహశీల్దారుకు అమృతరెడ్డిగార్కి తెల్పిరి. వందరూపాయిల సహాయం మంజూరీ చేశారు హాస్టలుకిచ్చుటకు దాతిస్వరూపమే ఆరువేల రూపాయిల బిల్డింగు హాస్టలుకై సిద్ధపరచు యత్నము.

యిటువంటి స్థానములో హైస్కూలు లేక పోయెనని ప్రజలందరు విద్యామంత్రిగారికి సాముదాయక విజ్ఞప్తిని పంపిస్తున్నారు,

••• •••

౧ లక్ష రూపాయిల బిల్డింగు

౨౦-౯-౫౪ నాడు తహశీల్దారుగారి భవనమున ఒక సమావేశము జరుపబడినది వసతిగృహము నడుపుటకై ఒకకార్యనిర్వాహక వర్గము ఏర్పాటైనది అధ్యక్షులు, తహశీల్దారుగారు- ఉపాధ్యక్షులు రాజా [illegible] లక్ష్మీకాంతరావుగారు, దేశముఖు కోశాధిపతి పెద్దోజిగారు కార్యదర్శి అమృతరెడ్డి వకీలుగారు- సహాయ కార్యదర్శి వెంకటకిష్టయ్య వకీలుగారు, సభ్యులు హెడ్‌మాస్టర్, గవర్నమెంటు డాక్టరుగారు, సబ్ డివిజనల్ ఆఫీసర్ భువనగిరి కంభయ్య, రామానుజరావు దేశముఖు-(ఆత్మకూరు)కృష్ణ నాగలింగంగారలు

తీర్మానములు

ఒక బిల్డింగుకై లక్షరూపాయిల ఫండ్ వసూలుచేయుటకుగాను శ్రీయుతులు తహశీల్దారు అమృత రెడ్డి వకీలు, వెంకటకిష్టయ్య వకీలు అమ్మర వాది వెంకట నర్సయ్య గారలను సబ్ కమిటీగా ఎన్నుకోనైనది,

౨ రెండువేల రూపాయిలు ఆర్థికసహాయ ఎక్కువ చందా పూర్వకముగయిచ్చువారు పోషకులుగ అధికారరీత్యా తాలూకాదారు గారు డివ్యుంతాలూకాదారు గారు సివిల్ సర్జన్ విద్యాశాఖ యిన్స్పెక్టరుగారలు పోషకులుగ పరిగణించబడుదురు

శంఖుస్థాపనము

౧౨ ౧౦ -౫౩ నాడు అవ్వల్ తాలూకాదారుగారు వసతిగృహ శంఖుస్థాపన చేసిరి- శ్రీమాన్ రామానుజా రావుగారు ప్రత్యేకశ్రద్ధతీసుకొని శంఖుస్థాపన చేయించిరి వారు ౫౦౦౦ రూపాయిలు ఇచ్చుటకు వాగ్దానముచేసిరి ఎర్రపాడు దొరగారగు శ్రీయుత జన్నారెడ్డి ప్రతాపరెడ్డిగారు సూర్యాపేట దేశముఖుగారు బేతవోలుదొరగారు తుంగతూర్తి దొరసానిగారు,౧౦౦౦రూపాయిల చొప్పున ఇవ్వనున్నారని తహశీల్దారుగారన్నారు తహశీల్దారుగారు అమృతరెడ్డి వకీలుగారు అమరవాది వెంకటనర్సయ్యగారు చందాలనూలుచేయుటకు నిశ్చ

మించబడిరి తాలూకాదారు శ్రద్ధ వలన ఇంతపని జరిగినది.

అప్పుడే నల్లగొండలో ౨౫ విద్యార్థులతోకూడు కొన్న వసతి గృహము నడుపుచున్నారు- శ్రీయుత కె. వెంకటసుబ్బయ్యగారు రూ-౧౦౦౦౦ విలువ గల రెండు యెకరముల భూమి దానమిచ్చారు మొత్తము ౧ లక్షరూపాయిల బిల్డింగు కట్టుటకు ప్లాను వేయబడినది.

ఉస్మానియాలో మనతెనుగు

అయ్యా,

ఎక్కడ ఏయింటోపనుంకో కాని ఉస్మానియా విద్యాపీఠ కళాశాలలో తెలుగు తెగులు పడింది ఇంటర్ ఆర్ట్సుతరగతికేమమటుకు తెలుగు చేసినారు దానితోపాటు ఇంటర్ తెలుగు లేదిపోయింది, బి ఏ, జూనియర్ లో తెలుగు చదివేవిద్యార్థి ఒక్కడైనాలేడు బి ఏ సీనియర్ లో ఎవరో ఒక మహాత్ముడు ఒక్కడు చేసినాడు కాని చివరినాటికుండి ఆతడు మహాత్ముడు కాన మాయమైనాడు. ఎం ఏలో గత సంవత్సరం ఒకడూ లేకుండెను. గతవారంవరకు ఒక్కడు కూడా లేడు విద్యామంత్రి మేము ముఖ్యభాషలు ఎం. ఏ. పెట్టినాము చూడండీ అని రెండు మూడు దారులు గర్వంగా అని యుండిరి కాని తెలుగు ఎం.ఏ. బాగా చూడగా చూడగా ఒకరుకూడా అందు కానరాలేదు ఇది యిట్లుండగా ఆయొల్యా మంత్రిగారు మెచ్చుకొన్నదియెవ్వరు ఈ గతి అని దుఃఖించి శ్రీ భాస్కరభట్ల కృష్ణారావుగారు అందు చేరినారు ఎక్కువబట్టి ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగు తీసుకొన్న విద్యార్థుల [illegible] జమాభర్చు లెక్కలు [illegible] తేలితే మనగా అందు ఒకే ఒక విద్యార్థి యున్నాడు. ఆ భాస్కరభట్ల వారి అదృష్టమేమో వారికి వారంరు! ప్రొఫెసరొకరు ౭౦౦ రూ॥ లెక్చరరొకరు వారి సేవలో నుండగలరు రెండేండ్ల క్రిందట ఎం. ఏ కు తెలుగు చెప్పుటకని ఈ యిరువురు చాలరని కాలేజి నిజాముకాలేజీనుండి ఒక ప్రొఫెసర్ గారిని దిగుమతి చేసిరి, ఈ యేడుకూడా ఈ ఒక్కవిద్యార్థిపై యిద్దరు ప్రొఫెసర్ లెక్చరర్లు చాలరేమో, మాధవరావును నిజాం కాలేజీ ప్రొఫెసరగారికి మంచి ఆలోచన ఇచ్చి రప్పించవలసినదే! భాస్కరభట్లవారు రాకుంటే మా యిద్దరి తెలుగు ఆచార్యులు లేమిపని యుండేది. మాగడం, మైం చూసుకోవడం చలోభాయ్! అని యుంటేకదా ఇప్పుడైనా సామాన్యమైన కృషిలేదా! మరి యిప్పుడుమాత్రం! ఒక విద్యార్థికి యిద్దరుపంతుళ్లు అది కూడా ౧౦ నుండి ౧౨ గంటలదాకా నేర్పడానికి రెండే గంటలని అంటే కలా ఒక గంట పంచుకోవచ్చును, మిగతా కాలమేమి చేస్తారు.

నర్సాపురనాటికి పైకి మొక్కవగా ఉంటే చేత కరాలగే దానికి పైకమిస్తే పసిదే, లేక అనవసర వ్యయం కూడదంటే మా కాలేజీనుండి ఒక తెలుగు ప్రొఫెసరుకు అవసరమున్న ఇతర కళాశాలకు పంపి ఇక్కడ ఎం ఏ కు చెప్పటకు ఒక ఎం. ఏ ఆచార్యులంటే చాలును ఆకళాశాలకూడా [illegible] కాలములో కాస్త కాలాతీలపని పెట్టకే బాగుంటుంది

మరాఠీ విద్యార్థులను చూడండి. ప్రతితరగతిలో ౫౦మందిదాకునుండి చదువుచున్నారు మన తెలుగువారెందుకు చదువరో తెలియదు లాభంలేని తెలుగీ యెవరు చదువుతారు. ఇదివరలో తెలుగుశాఖలో మార్పులేమో పరిశోధన ఏటుచేసి యుండిరట వారేమైనట్లు ఈ విధంగా దిద్దిచేసిన వానికి ఉద్యోగాలు ధాన్యమయ్యమంటే ఎం-ఏ-కు వచ్చి ఎవరు చదువుతారు

ఒక కాలేజి విద్యార్థి

నదీతీరాన్ని రైతులే రక్షించుకోవాలె!

బర్ద్వాన్ - దామోదరనది ఎడమవైపుతీరాన్ని ఒక మైలువరకు రైతులు కాపలా కాయవలెనని, ఆయావు రైతుల రక్షకదళాలను ఏర్పాటు చేసికోవాలని ఆప్రాంతంలో, నదిమొదలి గోట్లు తిరుగులాడినవారో, పోలీసుకు తెలుపవలెనని డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు నోటీసిచ్చెను ఇందుకు విరుద్ధంగా జరిగితే సాము దాయక జరిమానాలు విధించబడునని కూడా గ్రామవాసులు హెచ్చరించబడినారు,

ఖమ్మం విద్యార్థి వసతి గృహమునకు

యీ సంవత్సరమున పెండ్లిండ్ల సందర్భములలో కట్నములు రూపకముగా వచ్చిన విరాళముల వివరములు (అంకెలన్నియు రూపాయీలు)

శ్రీయుతులు చాగంటి సుబ్బయ్య 11 కిలారి వెంకయ్య 15 బోడెపూడి పుల్లయ్య 5 పొదిలెని అచ్చయ్య 5 యింటి వెంకటరత్నంగారు 25 చింతనిప్పు వీరన్నయ్య 11 మద్దుకూరి వెంకయ్య 10 బోడెపూడి రాఘవయ్య 20 కర్నాటి అప్పయ్య 25 కర్నాటి కోటయ్య 5 చావలి శేషయ్య 5 పొదిలెని నరసయ్య 30 చావ రామయ్య 30 నల్లమోతు నరసయ్య 5 పొట్లూరి రామచంద్రయ్య 5 కర్నాటి పిచ్చయ్య 10 కర్నాటి వెంకయ్య 10 చింతనిప్పు నరసయ్య 20 పొదపాటి సీతారామయ్య 11-12-0 పైడియ్యాళ్ల అప్పయ్య 5 పైడియ్యాళ్ల వెంకటరామయ్య 5 కతిరం కృష్ణారెడ్డి 5 (గ్రంథాలయమునకు) కనుమల్లయ్య 15 కడియాల నర్సయ్య 5 కాళహస్తి నారాయణ 10 హరి రామలింగయ్యగారలు 10

పైకట్నములు శ్రీ యుత దావుల్ల రాఘవయ్య మరియు కాళహస్తి నారాయణగార్ల ప్రోత్సాహముచే లభించినవి. వీరికి మరియు పైకట్నములిచ్చిన దాతలకు మా కృతజ్ఞతాభి వందనములు సమర్పించుచున్నాము.

కొమ్మినేని కోటయ్య చౌదరి
(ప్రెసిడెంటు)

విజ్ఞాననికేతనం-ఖమ్మం

[స్వ. వి.] ఖమ్మం జూలై 16

విజ్ఞాననికేతనము ఖమ్మం పెట్టుబీటుబజారులో శ్రీ మద్దిపిచ్చయ్యగారి గృహములలో ఒకదానిలో ఉంటుండెడి, వర్తకసంఘ కార్యాలయమే యీ గృహమునకు అద్దెభరించుచుండెడి. ఇల్లు శిథిలావస్థ కరాగుటచేతను యజమానులు దానిని బాగు చేయించుకొనుటకు ఖాళీ చేయవలసినదిగా అనేకసార్లు చెప్పియుండుటచేతను వర్తకసంఘ విజ్ఞాననికేతన సంఘ అధ్యక్షులు శ్రీ నుగ్గు ఆత్మలింగం గుప్తగారి కృషి సహాయాభివృద్ధి లంగా శ్రీ నుగ్గు పురుషోత్తంగారి మేడమీద ఆశ్రయము దొరికినది,

నిన్నటిదినమే వర్తకసంఘ విజ్ఞాననికేతన గ్రంథాలయము, రెండవ శ్రీ పురుషోత్తంగారి మేడమీదకు మార్చబడినది,

క్రిష్ణానిషాల్ హేర్ ఆయిల్

రిజిష్టరు నెం. ...

ఈ తైలము సువరోగించిన మెదడునకు తృప్తి, కండ్లకు చలువ కలిగించి, నిద్రలేమి, వెంట్రుకలు రాలుట, ఇంద్రలుప్త [అనగా బట్టతల, చుండు మొదలగు దుర్గుణములను పోగొట్టి వెంట్రుకలు మృదువుగను గుబ్బాగను, ఆకర్షణీయముగా పెరుగుటకుపకరించును.] ఈ తైలము ప్రత్యేకముగా బట్టతలయున్నవారు కూడా వాడినయెడల ఒక నెలలోపల వెంట్రుకలు ఆకర్షణీయముగా వచ్చును. ఈ తైల లేపనమున వయసు మించినవారుకూడ నవయువ్వనులవలె కనబడుదురు. వెల సీసా 1కి రు. 1-8-0

క్రిష్ణా అండ్ బ్రదర్సు ఈవాసుయాబజారు, హైద్రాబాదు-దక్కన్.

హెచ్చరిక

మాయొక్క మందులను గ్రంథములను పేటెంటు మందులను విరివిగ కొన్నవారికి తగు అడ్వర్టయిజుమెంటు మెటీరియలులో కూడ సక్రమముగా సప్లయి చేయబడును మరియు ఆయా ఆర్డర్లను బట్టి తగు కమీషనుకూడ యివ్వబడును

కాన కావలసినవారు వెంటనే విరివిగ ఆర్డర్లు యివ్వవచ్చును

డాక్టర్ (శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి) అండ్ సన్సు,
రాజమండ్రి, M. S. M. R.

ది హైదరాబాదు కో ఆపరేటివ్ డొమినియన్ బాంక్ లిమిటెడు

(స్థాపితము మార్చి ...)

ఆఫీసు కార్యాలయము: షాహా రాజన్సాస హైద్రాబాదుదక్కన్
టెలిఫోన్ ...

అధ్యక్షుడు: దివాన్ బహదూర్ యస్. అరవముదయ్యంగారు బి ఎ బి యల్ ఎం
ఉపాధ్యక్షుడు: సందుమిర్జాగారు. ఎం.ఎ (కాంటబ్) సి ఐ (లండన్)

కరెంటు ఎక్కౌంట్లు: ప్రతిశత 3/4వంతునరోజున నిలువలపైన యివ్వబడును

ఫిక్సుడు డిపాజిట్లు: ఒకటి-రెండు సంవత్సరములవరకు తీసుకొనబడును. వడ్డీరేట్లు దరఖాస్తులపై తెలుపబడును.

సేవింగుబ్యాంకు యు స్పెషల్ సేవింగు బ్యాంకు: మొదటిదానిపై ప్రతిశతి 1టిన్నరవంతున రెండవదానిపై 1టివంతున స్పెషల్ సేవింగుబ్యాంకు నుండి చెక్కులతో రూపాయిలు తీసుకొనబడును.

అన్ని విధముల బ్యాంకువ్యాపారములు చేయబడును

యింక ఇతరవివరములుకొరకు మీరు ఈక్రింది వారికి వ్రాసి కనుగొనవచ్చును

కె. యల్. వి. అయ్యర్
మానేజరు

Khan andSosn

ఏనుగ మార్కు నెం. 1 పిండి

10 తోలాల సీలుగల సంచులలో యున్నవాటిని కొనండి

హైదరాబాదు రోలరుఫ్లోర్ మిల్లు కంపెనీ లిమిటెడు

ఆబిదు రోడ్ హైదరాబాదు-దక్కన్

Khan and Sons

రక్త శుద్ధి

వనమూలికల చేతతయారు చేయబడిన రక్తదోషాంతక రక్తకల్పమును నిర్మూలించగల అత్యద్భుతమైనది. కరాపాణి, గజ్జి, గ్రంధి మొదలగు చర్మవ్యాధులను అతిశీఘ్రముగా నయము చేయుటయే ... ఆడవారికి సవాయికి కూడా ప్రత్యేకమైనది. స్త్రీలకు ... దోషములకు అతిఅనమైనది.

అది అగ్ని మాంద్యమును పోగొట్టి జీర్ణశక్తిని వృద్ధి చేయగలదు.

రక్త దోషాంతక

దక్కను ఆయుర్వేదాశ్రమం ఫార్మసీ లిమిటెడు
సుల్తాన్ బజారు హైద్రాబాదు దక్కను

చందా దారులకు గమనిక

మీకు మా కార్యాలయము నుండి జవాబు, అవసర మున్న జవాబి కార్డులు వ్రాయండి.
మీమీ కాయితములమీద మాకువ్రాసేటప్పుడు మీ చందా నంబరుతో సహా వ్రాయండి. ఇట్లు
గోలకొండ కార్యాలయము.

“స్వయముగా శుభ్రపరచు” నురుగుయొక్క రహస్యము ఏమి?

సన్‌లైట్ సబ్బు పుడకపెట్టు మరియొక పనివాడు జవాబు చెప్పుచున్నాడు ...

“స్వశక్తి” యే స్వయముగా శుభ్రపరచు సబ్బుయొక్క రహస్యము. ఈ శక్తియే నురుగును మురికిబట్టలనుండి మురికిని స్వయముగా తీయుటకు తోడ్పడుచున్నది. “స్వశక్తి” గల సబ్బు మైలను బట్టుకొనుచున్నది. సన్‌లైట్ నురుగులో బట్టలను ముంచి పిండిన ఈ స్వశక్తి పనిచేయ నారంభించుచున్నది. నీటిలో బాగుగా కడిగిన వెంటనే మురికియు నురుగులో పోవుచున్నది.”

సన్‌లైట్ సోప్
స్వయముగా పనిచేయు నురుగుగలది

S 66-33 TL లివర్ బ్రదర్సుచే తయారు చేయబడినది

సంపూర్ణభక్తవిజయము

పేజీలు 840 వెల 6-0-0

మన ఆంధ్రులెరుగని మహాభక్తుల చరిత్రలు లెక్కలేనన్ని యిందున్నవి. కావుననే యిదిసంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేని వారును అనేకభాష తెలుగని వారును ... మహాభక్తులను సేవించి యుండనివారును ఇదిచదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలుసుకొనగలరు ... పుస్తకము పంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి

సరస్వతీ పాకెట్ డిక్షనరి

బజారులోనున్న ... నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్దనిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూల్సులో చదువు బాలబాలికలకు, క్రొత్తగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిగుల ఉపయోగకరము. పాకెట్టుసైజు, గ్లేజుకాగితాలు, 666 పేజీలు. గిల్టుకాలికో. వెల రు 1-8-0
వివరములకు:— సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, ...

నేటి ఉత్తమ నాటికలు

వెల 1-0

నాటికల ఎంథాలజీ. తెనుగులో ఇదే మొదటిది. అన్నిముఖ్యాంశములలో పోలికలు.
సంపాదకులు:- శ్రీపాద గోపాల కృష్ణమూర్తి, ఎం. ఏ. గారు.
తెనుగులో నేటివరకూ వచ్చిన సొమ్ముందుగురు రచయితల ఉత్తమనాటికల సంపుటము.
... సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి ...

వస్తుగుణప్రకాశిక

పేజీలు 1168 వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, భిషగ్వర ... దేవశాస్త్రి విరచితము, సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో ... పేర్లును, తెలుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, ... గుణములు, గొప్పఔషధయోగములు ... వివరింపబడినవి. రు. 5-0-0 ... సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి ...

నవలలు-నాటకములు-కథలు

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును ... సరస్వతీగ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు, ... సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి.

వసంతకుసుమాకరము

మధుమేహ రోగులకు అమృతోపమానమైనది

మధుమేహము, అతిమూత్రము, రాచకురుపులు, మూత్రముతోపోవు స్వేతధాతువు స్త్రీలకుసుమరోగము మొదలగు సమస్త మూత్రనాళవ్యాధులను హరించి, శరీరములు లోహతుల్యముగా చేయును. ఒక నెలకు సరిపడుతులమందు రూ. 20 లు

ఇంకను మావద్ద వంట, భజ్జలి, ఆసవ, అరిష్ట, లేహ్యచూర్ణములు దొరకును.
మా 150 రకములమందుల క్యాటలాగు, వైద్యసలహా ఉచితము

వరంగలు ఏజంట్లు:- సుభాను మెడికల్ వర్క్సు రామన్నపేట వరంగల్.
సికింద్రాబాదు „ పి. రామకృష్ణయ్య 3922 నాలబజారు, సికింద్రాబాదు.

[illegible]

గోలకొండ పత్రిక
Golkonda Patrika

Published on every Monday and Thursday· Hyderabad·Dn·

Vol. 19 — సం 23

[illegible] Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

24—7—1944

మక్కా మదీనా అల్లాదీన్ ధర్మశాలలు

మ. ఘ. వ. నిజాం గారి శంఖుస్థాపన

౧౫ లక్షల బంగ్లాపై నెలకు ౧౦ వేల ఆదాయం

మక్కా మదీనాలో ఆదాయ వ్యయం

జూలై ౧౮ నాడు సాయంత్రం, హిజాజ్ వాసుల సహాయార్థం నవాబు అహమదు నవాజ్ జంగు బహద్దరు నిర్మించబోవు ధర్మశాలకు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు శంఖుస్థాపన జరిపిరి. ఈ కార్యక్రమమును హైదరాబాదు రేడియో నిలయము వారు తిరుగా ప్రసరించుటకు ఏర్పాటు కలిపి యుండిరి. అదిగాక, ఇన్ఫర్మేషన్ ఫిలింస్ ఆఫ్ ఇండియా వారు ఫిలిం తీసిరి.

స్థలము బాగుగ అలంకరింపబడి యుండెను. మ. ఘ. బెరారు రాకుమారులగు సాహెబ్జాదా [illegible] బహదూరు; మరియు శ్రీమతి [illegible] గారలు విచ్చేసియుండిరి. ఖురాన్ షరీఫ్ లోని ఒక శ్లోకం చదువుటతో కార్యక్రమము ప్రారంభమైనది. అహమదు నవాజ్ జంగు గారు స్వాగతపత్రమును సమర్పించుకొనిరి. హిజాజ్ పుణ్యక్షేత్రంలో నివసించేవారికి ఆర్థిక సహాయం చేయుటకై ఉద్దేశింపబడిన ఈ భవనానికి శంఖుస్థాపన జరుపుటకు అంగీకరించిన శ్రీప్రభువు గారికి కృతజ్ఞతలర్పించుచు, మక్కా మదీనాలలో ఇటీవల ఆర్థిక స్థితి సంభవించినదనియు, దానిని సాధ్యమైనంత వరకు దూరము చేయవలెనను సంకల్పమే ఈ భవన నిర్మాణానికి దారి తీసిందనియు, ఈ ధర్మశాల కార్యనిర్వహణమునకై ఒక ధర్మకర్తల సంఘం ఏర్పాటు కాగలదనియు, మక్కా మదీనాల పరిస్థితులు బాగా తెలిసిన ఒకరిద్దరు అందులో తప్పక ఉంటారని చివరకు తమకీ గౌరవం లభించినందుకు తరతరాలు గర్విస్తానని చెప్పిరి.

అహమదు నవాజ్ జంగు బహద్దరు పత్రమును సమర్పించుకున్న తర్వాత ఈ క్రింది విధముగా ప్రత్యుత్తర మొసగిరి.

“అహమదు నవాజు జంగు గారు ఉదార పూర్వకముగా సమర్పించ దలచిన ఈ “మక్కా మదీనా అల్లాదీన్ ఎండోమెంటు బిల్డింగు” నకు శంఖుస్థాపన జరుపుటకు నేను చాల సంతోషించుచున్నాను. వారి మేనమామయైన హాజీషీర్ మహమ్మదు గారుగూడా ఇందుకు కొంత విరాళమిచ్చుట ఆనందింపదగిన విషయం. ఈ సదుద్దేశమునకై నిర్దేశింపబడిన ఈ స్థలము పట్టణమునకు మధ్యగానున్నది. సువిశాలముగా నున్నది అందుకు తగియున్నది. నేను శంఖుస్థాపన చేసిన పునాదులపై పట్టణమునకు భూషణ ప్రాయముగా నుండునట్లు కొద్దికాలములోనే ఒక మహాభవనము నిర్మింపబడగలదని, అది దాతయొక్క ఔదార్యమును ప్రకటించుననియు నేను ఆశించుచున్నాను. ఈ సదుద్దేశసాధనకై సదుపాయములను కలిగించి నా ప్రభుత్వము ఈ స్థలాన్ని మీకిచ్చుట ఆనందింపదగిన విషయమే! ఈ భవనము సిద్ధమైన పిదప నెల ఒక్కంటికి పదివేల రూపాయీల ఆదాయము వచ్చునని మీ సంకల్పము ధృఢమైనదనియు, భవనము సౌష్ఠవముగ నుండునియు తలంచుచున్నాను.

ఇస్లాంమత పుణ్యక్షేత్రమునందు నివసించేవారి ఆర్థికస్థితి చాల హీనముగా నున్నది గనుక, ఈ భవనములపై వచ్చు ఆదాయమునంతయు సవ్యముగా వినియోగించినచో అక్కడి నిరు పేదలకష్టాలు కొంతవరకు తీరగలవు.

అనుభవముకలవారు మరియు ఆ పుణ్యక్షేత్రములయొక్క పరిస్థితుల నెరిగినవారును అయిన పెద్దలను ధర్మకర్తలుగా నియమించు నుద్దేశమును నేను ఆమోదించుచున్నాను. మన ప్రవక్తకు సంబంధించిన ఆ పవిత్ర క్షేత్రాలకు ఏమాత్రము సేవచేసినను అది పుణ్యకార్యము. గౌరవప్రదమయిన కార్యముగూడా. పుణ్యక్షేత్రములకు సేవచేయనుద్దేశించిన ఈ పవిత్రకార్యమును ప్రారంభించుటను మహమ్మదీయుడనైన నేను మహాభాగ్యముని భావించుచున్నాను.”

మీ సంకల్పము విజయవంతముగా సిద్ధించుటకై మీతోబాటు నేను సైతము అల్లాను ప్రార్థించుచున్నాను.” ఈ విధముగా ప్రసంగించిన పిదప శ్రీప్రభువుగారు [illegible] [illegible] శంఖుస్థాపన గావించి, ప్రార్థనసల్పి శంఖుస్థాపన [illegible] చిన్న [illegible] అహమదు నవాజ్ జంగు గారి కుటుంబీకులు ౧౮ నుండి శ్రీ ప్రభువు గారికి నజర్లు సమర్పించుకొనిరి. సుమారు ౭ గంటలకు శ్రీ ప్రభువు గారు అక్కడినుండి వెడలిరి.

మక్కా మదీనా అల్లాదీన్ బిల్డింగ్

“హైదరాబాదులోని ఒక మహమ్మదీయ ప్రముఖుడు ౧౫ లక్షల వ్యయంతో ఒక భవనము నిర్మించుచున్నారనియు, శ్రీ నిజాం ప్రభువు గారు శంఖుస్థాపన చేస్తారనియు, దానివల్ల సంవత్సరానికి ౧౨౫ వేల ఆదాయము రాగలదనియు, అది సాంతము హిజాజువాసుల యోగక్షేమములకై వ్యయమగుననియు,” రహస్య వ్యక్తి [illegible] ఇబ్న సవూద్ ఆ రాజుగారికి తెలుపగా, తన సంతోషమును ప్రకటించి, ఈ సమాచారాన్ని ఇబ్నసవూదు కందజేస్తానని చెప్పెను.

హైదరాబాదు రేడియో

తెలుగు కార్యక్రమం

౨౫ జూలై ౧౯౪౪ మంగళవారం ౫ నుండి ౫-౩౦ వరకు

జంత్రసమ్మేళనం — నిలయవిద్వాంసులు

ప్రసంగం — తరువాత ప్రకటింపబడుతుంది.

ఫిలింపాటలు

౨౯ జూలై ౧౯౪౪ శనివారం ౫ నుండి ౫-౩౦ వరకు

మురళి — నిలయవిద్వాంసుడు

ఆధునిక జీవితంలో హాస్యం — శ్రీ సుబ్బారాయుడుగారు

మాయిస్టాకుసారం (రికార్డులు)

౧ ఆగస్టు ౧౯౪౪ మంగళవారం ౫ నుండి ౫-౩౦ వరకు

స్త్రీల కార్యక్రమం

౫ ఆగస్టు ౧౯౪౪ శనివారం ౫ నుండి ౫-౩౦ వరకు

ఏకాంకిక ప్రదర్శనం

రష్యాతో లంకెవద్దు

అసుతోష కళాశాల శంఖుస్థాపన జరుపుతూ విజయలక్ష్మి పండితుగారు విద్యార్థులకు ఈ క్రింది హితోపదేశము గావించిరి.

ఒకవైపు బ్రిటీషు సామ్రాజ్య సంకెళ్ళను తెగగొట్టుకొనే ప్రయత్నంచేస్తు మరోవైపు రష్యావేడీ అను తగిలించుకోటానికి [illegible] పడకండి. ప్రపంచం కనివిని యెరుగని ప్రయత్నంచేస్తున్నది, దాన్ని బాగా ప్రశంసిస్తున్నాను. కాని ప్రతిజాతికీ స్వంతవిజ్ఞానం, సంస్కృతి ఉంటవి. వాటిని త్రోసి రాజనడం తగదు. కనుక జాతీయవ్యక్తిత్వం కలిగిన భారతస్వాతంత్ర్యాన్ని సముపార్జించండి.

బాంబు పేలుడుకు జరు నేలం కనిపించింది

జెరూసలెంలోని జిల్లాపోలీసు కార్యాలయంలో అర్థరాత్రివేళ్ళ అనేక బాంబులు పేలినవి; మంటలు ఆకాశానికి అంటుకొన్నవి, అనేక భవనాలు నష్టమైనవి. బిటిషు పోలీసు జవానులు చాలా మంది చనిపోయిరి.

గవర్నరింట్లో దొంగతనం

బెహారుగవర్నరు భార్య కలకత్తా గవర్నరింటికి వచ్చినప్పుడు, ఆమె ముత్యాలహారాన్ని (౬౦౦౦) వెలగలది, ఎవరో దొంగిలించిరి.

భూరి విరాళం

శ్రీ జాస్ట్రికాళిదాస మెహతాగారు “కస్తూరిబాజాతీయస్మారకనిధికి (౭౫) వేల రూపాయీలు విరాళ మొసగిరి.”

రష్యాముస్లిములకు హితబోధ

మహమ్మదీయ ప్రతిపాదనలు రష్యాలోని మహమ్మదీయులను చలింప జేసినవి. సోవియట్ రష్యాసంయుక్తరాష్ట్రములలో ఒకటియగు దాదాభాష [illegible] అబ్దుల్ నబీదు షేక్ మరియు సోవియట్ రష్యా సంయుక్త రాష్ట్రముల మహ్లీంమత సంఘాధ్యక్షుడైన అబ్దుల్ రహమాన్ రసూల్ గారలు ఈ క్రింది ప్రకటన గావించిరి.

హిందూదేశములోని మహమ్మదీయుల మహమ్మదీయ ప్రతిపాదనలను అంగీకరింపరాదు. అందువలన శాంతి స్వాతంత్ర్యములు మరియు ఐక్యత సాధింపగలవు వారు రష్యాదేశమునుండి గుణపాఠము పొందవలెను. ఇక్కడి మహమ్మదీయులు మొదట “రష్యావాసులు”గను తర్వాత “మహమ్మదీయులు”గను భావించెదరు. వారు సోవియట్ రష్యాలో సంపూర్ణ స్వాతంత్ర్యం కలిగియున్నారు. సోవియట్ రష్యా స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి గాను సోవియట్ సంయుక్తరాష్ట్రములోని అన్ని జాతులవారికిని విశ్వాసపాత్రులై మెలగుచున్నారు.

సిక్కుల సభ

డా॥ రాజగోపాలాచారిగారి సూచనలను గూర్చి విచారించుటకుగాను, సర్వపక్ష సిక్కుమహాసభ ౧ ఆగస్టు తరవాత లాహోరులో జరుగనున్నది; సర్దార్ బల్దేవ సింగు గారధ్యక్షత వహించెదరు.

ఆర్య సమాజమువారి ఆక్షేపణ

న్యూఢిల్లీ జూలై ౧౭

రాజాజీ ప్రణాళికను ఆక్షేపిస్తూ అంతర్జాతీయ ఆర్యసంఘమువారు మహాత్మునికి తంతినిచ్చారు అందులో వారిలా అన్నారు.

“రాజాజీ ప్రణాళిక ఆర్యప్రపంచమంతా ఆక్షేపిస్తున్నది. భారతవిభజన ద్రోహమనిఅంటూ దానిని ప్రాణమైనావొడ్డి అరికట్టుతానని మీరు లోగడ అనివున్నారు. ఇప్పుడుమీరు రాజాజీ ప్రణాళికను ఆమోదించడం మాకు విభ్రాంతిని కల్గిస్తున్నది. ఇదిచాలా ప్రమాదకరం దయవుంచిమీరు దానికి ఇచ్చిన ఆమోదాన్ని ఉపసంహరించుకోండి”.

వైస్రాయికి వర్తక సంస్థల విజ్ఞప్తి

కలకత్తా జూలై ౧౮

ప్రస్తుత భారతరాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికై గాంధీజీ చేసిన ప్రతిపాదనను పున్సరించవలసిందని కోరుతూ బెంగాల్ జాతీయ, భారతీయ మార్వాడీ వాణిజ్యసంస్థలు వైస్రాయికి తంతి నిచ్చినవి.

రాజాజీ సూచనలు

తెలుగు యువజన సంఘ సభ్యులు రాజాజీ సూచనలు అంగీకార యోగ్యమైనవనియు సర్వదళ జాతీయ ప్రభుత్వ నిర్మాణమునకు ప్రభుత్వ పూనుకోవాలనియు ౧౬ జూలైనాడు తీర్మానించిరి:

... ...

హిందూ ముస్లిం ఐక్యత కావాలని జిన్నాకు సంపిన రాజాజీ సూచనలు అంగీకారయోగ్యము లనియు, మహాత్ముని ప్రతిపాదనలు అందరు ఒప్పుకోదగినవనియు, వల్లూరి సుబ్బారావుగారు ప్రకటించిరి.

సూర్య గ్రహణం

ఒక ఇత్తడిగిన్నెలో నీరుపోసి, ఇంటిముంగర బెట్టి, దానిలో ఇనుపపొన్నుగల రోకటిని నిలబెట్టగా, గ్రహణము పట్టినంతసేపు రోకలి దానంతట అది నిలబడినదనియు, గ్రహణము విడువగానే అది పడిపోయినదనియు, సూరతులోని ఏ.పి. విలేఖరి తెలుపుచున్నాడు. గ్రహణము పట్టువిడుపులను గుర్తించుటానికి సూరతులో ఆపేపలు ఈ వింత పద్ధతినవలంబించిరి:

... ...

మహాత్ముడు సూర్యగ్రహణమును దర్శించినాడని పంచగనిమునుండి వచ్చిన ఒక వార్త తెలుపుచున్నది—